వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 04 మార్చి 2025

## విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

రాయచోటి మార్చి 3 ప్రభాతవార్త



విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ మరియు ఆపై తరగతులు చదువుతున్న ఆరు మంది విభిన్న ప్రతిభావంతులకు కలెక్టర్ చేతుల మీదుగా ల్యాప్ టాప్‌లు పంపిణీ చేశారు. అలాగే "జాతీయ దివ్యాంగుల ఆర్థిక మరియు అభివృద్ధి పథకం ద్వారా టెంట్ హౌస్ వ్యాపారంతో స్వయం ఉపాధి పొందుట కోసం షేక్ జిలానీ అను విభిన్న ప్రతిభావంతుడుకి మంజూరు చేసిన రూ.5 లక్షల రుణం చెక్కును కూడా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల విద్యాభివృద్ధి కోసం, స్వయం ఉపాధి కోసం మరియు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్ వి క్రిష్ణ కిషోర్, వారి సిబ్బంది, లబ్దిదారుల తల్లిదండ్రులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

రామసముద్రం, మార్చి 3 ప్రభాతవార్త :

మండలంలోని అతి పురాతనమైన వాలీశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు లోకనాథం ఉదయం ఆలయ శుద్ధిచేసి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేషఅలంకరణచేసి పూజలు నిర్వహించారు. ఈ శివలింగాన్ని వాల్మీకి మహర్షి ప్రతిష్టించారన్న నానుడి కలదు. దీంతో అత్యంత మహిమలుకలిగిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అర్చకులు భక్తులకు స్వామిదర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆధునిక వ్యవసాయ పెట్టుబడుల కోసం..

# భాగస్వామ్యం ఎంతో అవసరం

### డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

కడప, మార్చి 3, ప్రభాతవార్త



వ్యవసాయంలో అధునాతన సాంకేతికతను అవసరమైన పెట్టుబడుల కోసం రైతులకు ఋణ సహాకారం అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బ్యాంకు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (దీదిది), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (దీలిళిది) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ రుణాలు అందించడంలో సెప్టెంబర్ మాసంతానికిగాను వైఎస్ఆర్ జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందించారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగారాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్ 2047 దిశగా వైఎస్ఆర్ జిల్లాను కూడా ముందుకు నడిపించాలన్నారు. అందుకుగాను "వైఎస్ఆర్ విజన్ యాక్షన్ ప్లాన్ 202429" ప్రకారం జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అన్ని రంగాల అభివృద్ధికి అపారమైన వనరులు ఉన్న ఆకాంక్ష జిల్లాను రాష్ట్ర, దేశ అభివృద్ధితో పాటు గ్లోబల్ ఎకానమీలో కీలక స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి ఆర్థిక చేయుతనిచ్చి జిల్లాను ఆకాంక్ష జిల్లా లక్ష్య సాధనలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులకు మంచి ఆదరణ లభిస్తుందని ఎలాంటి హానికరం లేని నేచురల్ ఫార్మింగ్ ద్వారా వ్యవసాయ సాగుబడిని పెంచే అన్ని రకాల అధునాతన పద్ధతులకు అవరసమైన సాంకేతిక మౌలిక సదుపాయలను సమకూర్చుకునేందుకు రైతులకు అవసరమైన రుణాలను అందించేలా బ్యాంకర్లు ప్రోత్సహించాలన్నారు. ఆ సందర్భంగా రాజస్థాన్ రాష్ట్రంలోని ఓ కుగ్రామంలో అధునాతన సాంకేతికతను జోడించి సహజ పద్ధతుల్లో వ్యవసాయ సాగును చేస్తూ కోట్ల రూపాయల ఆదాయాన్ని గడిస్తున్న రైతుల విజయ గాధను ఆన్ లైన్ ద్వారా ప్రదర్శించి ఆ దిశగా జిల్లా రైతులను ప్రోత్సహించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా కడప సమృద్ధి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను, రైతులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్స్‌గా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. అభివృద్ధి తిరోగమనంలో ఉన్న ఆయా బ్యాంకు శాఖలు అందుకు కారణాలను తెలియజేయాలన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా", ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు వంటి ప్రభుత్వ పథకాలతో పాటు.. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్దనం... డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి గాను 2024 డిసెంబర్ 31వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17,939 కోట్లకు గాను.. రూ.17,471 కోట్ల మేర రుణాలు మంజూరు చేసి 97.39 ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజీఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజీఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజీఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూబీఐ ఎజీఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజీఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సీఈఓ రాజమ్మ, డిఆర్డీఏ పిడీలు ఆనంద్ నాయక్, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, డిక్కీ, సిక్కి కో.ఆర్డినేటర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల

## సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి



రాయచోటి, మార్చి 03 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 228 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్ డి సి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి



కడప, మార్చి 3, ప్రభాతవార్త

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా ; ఎంపీ మేడా

### 17కోట్లతో మునిపల్ బడ్జెట్‌కు ఆమోదం... అధికారుల అవినీతిపై కౌన్సిలర్ల నిలదీత



మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మేడా రఘునాథరెడ్డి



అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

రాజంపేట అర్బన్, మార్చి 03, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు శక్తి మేర కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాల్టీకి కరెంట్ చార్జీలు తగ్గించేలా పీఎం సూర్యఘర్ ఆవాస్ యోజన పథకం కింద నిధులు మంజూరుకు పాటు పడతానన్నారు. రాజంపేట మార్కెట్ యార్డుకు ఎంపీ నిధుల నుంచి 25లక్షలు అందజేస్తానని ప్రకటించారు. సోమవారం రాజంపేట పాలకవర్గ సమావేశం మున్సిపల్ చైర్మెన్ పోలా శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి హాజరయ్యారు. 17.13కోట్లతో మున్సిపల్ చైర్మెన్ 2025-26ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌కు పాలకవర్గం ఆమోదించింది. ఖర్చు అంచనా 14.71కోట్లుగా పేర్కొన్నారు. 46.41కోట్ల నిధులు ఈ ఆర్థిక సంవత్సరంలో మున్సిపాల్టీకి రానున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు మున్సిపల్ చైర్మెన్ పోలా శ్రీనివాసుల రెడ్డి కౌన్సిలర్లు కొండా సూరి, వెంకటరమణా రెడ్డి, న్యామతుల్లాలు రాజంపేట మార్కెట్ అభివృద్ధికి నోచుకోలేదని మోడల్ మార్కెట్ ప్రతిపాదనకే పరిమితమైందని మార్కెట్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎంపీని కోరారు. ఈ మేరకు ఆయన ఏప్రిల్ నెలలో 25లక్షల నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు సూరి, రమణారెడ్డి, న్యామతుల్లా మరియు రవిలు మాట్లాడుతూ కౌన్సిల్ అనుమతి లేకుండా కనీసం కలెక్టర్ ఆదేశాలు లేకుండానే నలుగురు కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు ఎలా ఇచ్చారని నిలదీశారు. ఇది తమకు కూడ తెలియదని మున్సిపల్ మేనేజర్ సూర్యకుమార్ స్పష్టం చేశారు. గత కమీషనర్ హయాంలో జరిగిందని స్పష్టం చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. పనులు పూర్తి అయిన తర్వాత బిల్లులు చెల్లించేందుకు కౌన్సిల్‌లో ఆమోదం తీసుకోవడంపై మండిపడ్డారు. మరోసారి మార్కెట్‌లో మట్టితో చదును చేసేందుకు 90వేలు చెల్లించాలని అజెండాలో పేర్కొనడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి తప్పులు జరగనివ్వమని మున్సిపల్ డీఈ, ఇంచార్జ్ కమీషనర్ ఈశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. దీనిని అనుమతించాలని కోరారు. మరోవైపు కొత్తగా మరో 21మంది కాంట్రాక్టు ఉద్యోగులను తీసుకునేందుకు అజెండాలో పేర్కొనడంపై మండిపడ్డారు. ఎన్నిసార్లు ఎంతమందిని తీసుకుంటారని విరుచుకుపడ్డారు. ఇష్టారాజ్యంగా ప్రజల సొమ్ముకు జవాబుదారితనం లేకుండా ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు పారిశుద్ధ్యం విభాగంలో పెట్టడంపై మండిపడ్డారు. ఈ క్రమంలో డొంకా సూరి అసలు మున్సిపాలిటీ మొత్తంలో ఏ విభాగం లో ఎంతమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారో జాబితా ఇవ్వాలని పట్టుబట్టారు. అందుకు ఎంపీ రఘునాథ రెడ్డి కూడ సమర్థించారు. కౌన్సిల్‌కు తెలియకుండా ఏ పనిచేయడం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. మరోసారి ఇలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో అవకతవకలు, అక్రమాలు జరగకుండా వర్క్స్ కమిటి ఏర్పాటుచేస్తామని మున్సిపల్ చైర్మెన్ పోలా శ్రీనివాసుల రెడ్డి ప్రకటించారు. పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలతో కలిపి వర్క్స్ కమిటి ఏర్పాటుచేస్తామన్నారు. పణుల నాణ్యత అవకతవకలకు ఆటంకం లేకుండా ఈ కమిటి పనిచేస్తుందని అన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :



సబ్‌కలెక్టర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం పిజిఆర్ ఎస్‌లో సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సర్వేపల్లి నరసింహా ఆధ్వర్యంలో విద్యార్థులు విన్నవించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్దంగా ఆర్ఐఓ పరీక్షా కేంద్రాలను ఒకే బిల్డింగ్‌లో నిర్వహించేలా అనుమతులు ఇవ్వడం విరుద్ధమన్నారు. మూడు కళాశాలకు చెందిన విద్యార్థులకు ఒకే బిల్డింగ్‌లో పరీక్షలు నిర్వహించడం పట్ల విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పరీక్షా కేంద్రాలపై జరిగిన మార్పులు, చేర్పులపై చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని పరీక్షా కేంద్రాల వద్ద మౌళిక వసతులను కూడా విద్యార్థులకు కల్పించడం లేదన్నారు. పరీక్షా కేంద్రాలకు చుట్టుపక్కల వందమీటర్ల వరకు ఎటువంటి జిరాక్స్ సెంటర్లు ఉండకూడదని తెలిసినప్పటికి అధికారులు వాటిని గాలికి వదిలివేశారన్నారు. ఇంటర్ బోర్డు విద్యార్థులకు వసతులుకల్పించడంలో విఫలం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఫ్రీద్, జయబాబు, షమీ, ప్రేమ్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం

### జాయింట్ కలెక్టర్ అదితిసింగ్

కడప మార్చి, 3, ప్రభాతవార్త

బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధి కి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశం దూరం చేస్తుందని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలలో భాగంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ "బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్" గా తీర్చిదిద్దుతాం అని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ , ఆరోగ్యం మరియు అభివృద్ధి కి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశం దూరం చేస్తుందని అన్నారు. అందుకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను, నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం మరియు సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూస్తాను, బాల్య వివాహం జరగడానికిచేసిన ఏ ప్రయత్నమైనా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తాను, బాలల విద్య మరియు భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను మరియు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి శ్రీలక్ష్మి, జడ్పిసీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.



## సారా రహిత గ్రామాలే ప్రభుత్వ లక్ష్యం

### ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

మదనపల్లి క్రైమ్, మార్చి 3 ప్రభాతవార్త.



సారా రహిత గ్రామాలే ప్రభుత్వ లక్ష్యమని అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ లు తెలిపారు. మదనపల్లె మండలం, నారమాకులపల్లె తండాలో సోమవారం నవోదయం కార్యక్రమం ఎక్సైజ్ సీఐ భీమలింగం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి సారా విక్రయాలను రూపుమాపటం కోసం ప్రభుత్వం నవోదయం కార్యక్రమమును ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో కూడా నవోదయం ప్రారంభించి ఎంతోమంది సారా విక్రయదారులకు జీవనోపాధిని కల్పించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో పరిష్తం నవోదయం 2.0 ను ప్రారంభించడం జరిగిందన్నారు. సారారహిత గ్రామాలే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని మండలాలలో ఇక నుంచి నాటు సారా తయారు చేయడం, విక్రయాలు జరపడం చట్టరీత్యా నేరం అన్నారు. కార్యక్రమంలో ఏ ఈ ఎస్ జోగేంద్ర, తహాశీల్దార్ ధనంజయులు,ఎఫ్ బి ఓ చిట్టిబాబు, ఎక్సైజ్ సీఐ భీమ లింగ, రూరల్ సీఐ కళా వెంకటరమణ, ఎస్ఐలు హాజరై ప్రజలతో ప్రమాణం చేయించారు.

## మోటర్ రిపేరుతో నీటి సమస్యలు



**మైదుకూరు, మార్చి 03, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీ 7, 8, వార్డులో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కడప రోడ్డు సాయినాధపురం ఏరియా టీవీఎస్ఎం హై స్కూల్ ప్రధాన గేటు ముందర ఉన్న మున్సిపాలిటీ బోరు ప్రధానంగా సాయినాధపురం ఏరియా ప్రజలకు నీటి సరఫరా ఎక్కువగా జరుగుతుంది. అయితే ప్రధానంగా ఎక్కువగా నీటి సరఫరా లో అంతరాయం జరుగుతుంది. ఈ విషయం పై మున్సిపాలిటీ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. బోరులో పుష్కలంగా నీరు ఉన్న ప్రతి నెలలో ఎక్కువగా వైరింగ్, మోటరు, ఏదో ఒక సమస్యతో రిపేరు ఎక్కువ గా ఉంటుందని దీనిపై మున్సిపాలిటీ కమిషనర్ చర్యలు తీసుకోవాలని తొందరగా నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## వాళీశ్వరస్వామి హుండీ లెక్కింపు



**రామసముద్రం మార్చి 3 ప్రభాతవార్త**
మండలం ఆర్ నడింపల్లె గ్రామపంచాయతీ బల్లసముద్రం కొండపై వెలిసిన అతిపురాతన వాలీస్వామి దేవస్థానం హుండీఆదాయాన్ని సోమవారం లెక్కించారు. స్వామి వారి శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను ఆలయ ఇన్స్పెక్టర్ రవికుమార్,ఆలయ ఈవో రమణ ఆలయఅర్చకులు ఆలయకమిటీ సభ్యులు, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. హుండీలో 1,69318 రూపాయలు లభించినట్లుఆలయ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఆలయ ఈవో రమణ తెలిపారు. ఈకార్యక్రమం లో రవికుమార్, ఈవో రమణ, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ హర్షణీయం

**వేంపల్లి, మార్చి 03, ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8 నుంచి రాష్ట్రంలో 1,02,832 మంది మహిళలకు 90 రోజుల పాటు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం అని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి అన్నారు. వేంపల్లిలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కుట్టుమిషన్ల పంపిణీ మహిళలకు ఇది మంచి స్వయం ఉపాధి పథకం అన్నారు. మహిళా ఆర్థిక సాధికారతకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. గతంలో చేదోడు పథకం క్రింద అర్హులైన దర్జీలకు ఏడాదికి రూ.10వేలు ఆర్థిక సాయం అందేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అమలు కావడం లేదని, ,ఈ పథకాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. దర్జీల షాపులకు ఉచితంగా కరెంటు సరఫరా చేయాలి.సబ్సిడీ మీద ఆధునిక యంత్ర పరికరాలు సరఫరా చేయాలి అని కోరారు.

## పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు తగవు



**వేంపల్లి, మార్చి 03, ప్రభాతవార్త :**
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు తగవని జనసేన సమన్వయకర్త డాక్టర్ హరీష్ అన్నారు. వేంపల్లి పోలీస్ స్టేషన్ లో సోమవారం ఆయన సీఐని కలిసి ఫిర్యాదు చేశారు. స్థానిక అద్దాలమర్రి కి చెందిన బత్తాని మల్లికార్జున రెడ్డి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వీడియో, సామజిక మద్యం లో చక్కర్లు కొడుతోందని, ఈ వీడియో జానసైనికుల మనోభావాలును, పవన్ కళ్యాణ్ ను కించ పరిచే విదంగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. సీఐ సమాధానమిస్తూ తక్షణమే అతని పై చర్యలు తీసుకుంటామని, ఇలాంటివి పునరవృతం కాకుండా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి జయచంద్ర, మనోజ్, శ్యాం, దేవా, మల్లి, ఉదయ్, రవి, లక్ష్మణ్ మల్లేష్ , నాగేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై లేని సిద్దవటం పోలీసు స్టేషన్

### - ఇన్‌ఛార్జి పాలనలో పోలీసు స్టేషన్

**సిద్దవటం, మార్చి 3, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన సిద్దవటం పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చిరంజీవి గత ఏడాది డిసెంబరు 3వ తేదీన ఉన్నతాధికారుల ఆదేశాలతో బదిలీపై అన్నమయ్య జిల్లా సైబర్ క్రైం శాఖకు బదిలీపై వెళ్లారు. నాటి నుంచి నేటి వరకు పోలీసు స్టేషన్ ఇన్‌ఛార్జి ఎస్సైగా ఒంటిమిట్ట ఎస్సై శివప్రసాద్ కొనసాగుతున్నారు. బదిలీపై వెళ్లిన చిరంజీవి 3 నెలలు కావస్తున్నా ఎస్సై లేని సిద్దవటం పోలీసు స్టేషన్ ఇన్‌ఛార్జి పాలనలో కొనసాగుతూ ఉంది. అసాంఘిక కార్యక్రమాలు, చోరీల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ కొన్ని సంఘటనల్లో బందోబస్తు కార్యక్రమాల్లో ఎస్సై లేక ఇబ్బందికరంగా మారింది. ఫిబ్రవరి 9న పట్ట పగలు మాధవరం సమీపాన ఒక ప్రైవేటు వైద్యుడు ఇంటికి తాళాలు వేసి ఉన్న దృశ్యాన్ని గమనించిన దుండగులు చోరీ చేసి 35 తులాలు బంగారు, రూ.2లక్షలు నగదు చోరీకి పాల్పడ్డా ఇంత వరకు చోరీకి పాల్పడిన దుండగులను గుర్తించలేదు. ఫిబ్రవరి 26న జరిగిన శివరాత్రి ఉత్సవాల్లో నిత్యపూజ కోన అటవీ ప్రాంతంలో నడక మార్గాన భక్తుల రద్దీతో సమస్యలు తలెత్తాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు మండల ఎస్సైని నియమించాలని మండల వాసులు పేర్కొంటున్నారు. సిద్దవటం మండలం ఎస్సైపై ఒంటిమిట్ట సీఐ బాబును వివరణ కోరగా ఎస్సై పోస్టుపై మాకు ఎటువంటి సమాచారం లేదన్నారు.

## వృద్ధుడు మృతి

**పీలేరు , మార్చి 3 ప్రభాతవార్త**
పీలేరు కడప మార్గం ముడుపుల వేముల బస్ స్టాప్ వద్ద సోమవారం 80 సంవత్సరాల వయసు ఉన్న వృద్ధుడు మృతి చెంది ఉన్నాడు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పీలేరు పోలీసులు మృతుడు గురించి ఆరా తీశారు ఆచూకీ లభించకపోవడంతో మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భద్రపరిచారు మృతుడి గురించి ఆచూకీ తెలిసినవారు పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి మృదేహాన్ని పరిశీలించుకుని తీసుకెళ్లాలని సిఐ యుగంధర్ తెలిపారు.

## మహిళల సాధికారికత మదర్ థెరెసా ఫౌండేషన్ లక్ష్యం

**పోరుమామిళ్ల రూరల్, మార్చి 3ప్రభాతవార్త:**
అనాధాశ్రమం, హాస్పిటల్, ఫైవ్ రుపీస్ ఫుడ్ క్యాంటీన్, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి ఎన్నో కార్యక్రమాలతో సమాజ సేవలో వినూత్న శైలిలో ముందుకెళ్తున్న మదర్ థెరెసా ఫౌండేషన్ మహిళల సాధికారికత కోసం మరో అడుగు ముందుకేసి ఆరు నెలల పాటు ఉచితంగా టైలరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి 20 మంది మహిళలకు చేయూతనిచ్చేందుకు శ్రీకారం చుట్టింది. ఈ టైలరింగ్ సెంటర్ ను ప్రారంభించడానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఆహార భద్రత చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరెసా ఫౌండేషన్ యాజమాన్యం చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ఆరోగ్య రాణి, గిరి ప్రణీత్ రెడ్డి, డాక్టర్ అమితారెడ్డి, మాజీ ఎంపిటిసి రోజిలమ్మను లను అభినందిస్తూ మహిళలు ఈ సెంటర్ ని ఉపయోగించుకొని తగిన శిక్షణ పొంది ఆరు నెలల తర్వాత ఉచితంగా ఫౌండేషన్ వారి నుండి కుట్టు మిషన్ అందుకొని జీవనం సాగించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, డాక్టర్ మోనిక రెడ్డి, పాలకొలను రామసుబ్బారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, చాపాటి



ప్రారంభిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆహార భద్రత చైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి

నారాయణరెడ్డి, రుద్రవరం ప్రసాద్, బాలుడు, తులసి సురేష్, మహబూబ్ పిరా తదితర వైఎస్ఆర్సిపి నాయకులు ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొప్పు జ్యోతికి నగదు రహిత చికిత్స



**రాయచోటి మార్చి 03 ప్రభాత వార్త**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సుండుపల్లి మండలం, దిగువ గుల్లవాండ్ల పల్లెకు చెందిన కొప్పు పెద్ద రెడ్డయ్య మరియు సుజాతల కుమార్తె కొప్పు జ్యోతి కి నగదు రహిత చికిత్స అందింది. మంగళవారం ఒక పత్రికలో వచ్చిన కథనం ప్రకారం. సుండుపల్లి మండలం దిగువ గుల్లవాండ్లపల్లెకు చెందిన కొప్పు పెద్ద రెడ్డయ్య మరియు సుజాతల కుమార్తె కొప్పు జ్యోతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నదని, గత నాలుగు సంవత్సరాలుగా అంతు చిక్కని వ్యాధితో బాధపడుతోంది. మద్రాసు మరియు బెంగళూరు లోని ఎన్నో ఆసుపత్రులలో చూపించినప్పటికీ ఆరోగ్యం మెరుగవకపోవడంతో తల్లిదండ్రులు ఎంతో కలత చెందుతున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కు తగు ఆదేశాలు జారీ చేయగా, ఆరోగ్యశ్రీ సిబ్బంది వెంటనే గ్రామానికి వెళ్లి వివరాలు సేకరించి జిల్లా కలెక్టర్కు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బెంగుళూరులోని వైదేహి హాస్పిటల్ లో కొప్పు జ్యోతికి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం కింద, నగదు రహిత చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ లోకవర్ధన్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కొప్పు జ్యోతి తల్లిదండ్రులు స్పందిస్తూ కూటమి ప్రభుత్వానికి మరియు జిల్లా కలెక్టర్‌కి ఎంతో రుణపడి ఉంటామన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి



క్షయ వ్యాధి పై అవగాహన సదస్సు

**వాల్మీకిపురం, మార్చి ప్రభాతవార్త :**
జాగ్రత్తలు పాటించడం ద్వారా క్షయ వ్యాధిని దూరం చేయవచ్చునని క్షయ వ్యాధి చికిత్స పర్యవేక్షకులు నాగిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ అన్నారు. సోమవారం స్థానిక స్త్రీశక్తి భవన్లో స్వయం సహాయక బృందం సభ్యులకు క్షయవ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధి సంక్రమించినప్పుడు రోగికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి, క్షయవ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన కల్పించారు రెండు వారాలకు పైగా దగ్గు రావడం, గళ్ళ పడటం, రక్తం పడటం, జ్వరం రావడం తదితర లక్షణాలు ఉంటే తక్షణమే సమీప ప్రభుత్వాసుపత్రులలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు ప్రతి మాసం రోగి ఖాతాలో రూ. వేయి నగుదు జమ చేస్తారని, సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రెడ్డెప్ప, మహేశ్వరీ, సంఘమిత్రలు రత్నమ్మ, అమరావతి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు



**రామసముద్రం మార్చి 3 ప్రభాతవార్త**
జాతీయ పశు వ్యాధి నివారణ పథకం కింద పాడి పశువులకు వేస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని సోమవారం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ లోని తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో పశువైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో భూషణ్ గాలికుంటి వ్యాధి టీకాలు పశువులకు వేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ టీకా వేయించడం వలన పశువులకు ఎలాంటి సమస్యలు రావని స్పష్టంచేశారు. పశువులకు, గేదెలకు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణమ్, దామోదర్ రెడ్డి,సర్దార్ బాషా,శివశంకర్ రెడ్డి, జగదీష్, భరత్, మంజు, ప్రశాంత్ బాబు, రైతులు పాల్గొన్నారు.

## రహదారి అన్యాక్రాంతం..

### - అక్రమ కట్టడాలు.. పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**సిద్దవటం, మార్చి 3, ప్రభాతవార్త:**
సిద్దవటం మండలంలోని బొగ్గిడివారిపల్లె గ్రామ పంచాయతీ సర్వే నెంబర్ 870/3 నిర్మల గిరి కాలనీలో రహదారి అన్యాక్రాంతం చేసి రహదారికి అడ్డంగా గోడ కట్టడాలను నిర్మిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినవస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. నిర్మలగిరి కాలనీ సర్వే నెంబర్ 870/3లో 2006లో రెవెన్యూ లే అవుట్‌లో పబ్లిక్ రస్తాగా అధికారులు గుర్తించారు. ఆ ప్రాంతంలో నివాసం ఉన్న 60 కుటుంబాల వారికి, పంట పొలాలకు వెళ్లే రైతులు ఇదే రహదారిన వెళ్తుంటారు. ఇక్కడే నివాసం ఉంటున్న ఒక వ్యక్తి రహదారికి అడ్డంగా రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలను నిర్మించారని స్థానికులు తెలిపారు. నడిచేందుకు దారి లేకుండా రహదారిని మూసివేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు లే అవుట్‌ను పరిశీలించి రహదారికి అడ్డంగా ఉన్న కట్టడాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలతను వివరణ కోరగా రహదారికి అడ్డంగా అక్రమ కట్టడాలను నిర్మించి ఉంటే రికార్డులను పరిశీలించి కట్టడాలను తొలదిస్తామని ఆమె పేర్కొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ప్రముఖ శ్రీనాథ్ రెడ్డి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**పీలేరు మార్చి 3 ప్రభాతవార్త :**
పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు పట్టణం కోటపల్లి శివారు రోజా ఫ్లాట్స్‌లో నూతన సిసి రోడ్లు పనులు ప్రారంభించిన టిడిపి ప్రముఖనేత, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి. 10 లక్షల వ్యయంతో 200 మీటర్లు సిసి రోడ్లు పనులు ప్రారంభించారు. పీలేరు పట్టణ అభివృద్ధికి మౌలిక వసతులు, మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సివి రెడ్డి, గుర్రం నరేష్ రెడ్డి, షామియాన జయన్న, నగేష్, హనీఫ్, హబీబ్, షరీఫ్, తుపాకుల హరి, మునిరాజా, తుపాకుల బాబు, రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**పీలేరు మార్చి 3 ప్రభాతవార్త:**
ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తానని ఎన్ఎంయు గౌరవాధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి అన్నారు సోమవారం ఎన్ఎంయు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఎంప్లాయిస్ యూనియన్ నుంచి 20 మంది కార్మిక ఉద్యోగులు చేరారు వారిని గౌరవ అధ్యక్షులు సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు జిల్లా కార్యదర్శి పిఎస్ఎం రాజు డిపో కార్యదర్శి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు పై హర్షం

**సుండుపల్లె, మార్చి03, ప్రభాతవార్త:**
ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ సంగం అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు గెలుపు పై హర్షం వ్యక్తం చేసినట్లు సుండుపల్లి పి ఆర్ టి యు అధ్యక్షుడు నాగరాజు నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన తెలియజేశారు. అందుకే అక్కడ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిఆర్టియు అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించారని ఆయన తెలియపరిచారు. ఉపాధ్యాయుల నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా ప్రభుత్వంతో కలిసి పనిచేసి ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్టియు నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలించాలి




**దువ్వూరు, మార్చి 03, ప్రభాతవార్త:**
సమాజంలో చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక సమస్యలు వస్తాయని, వాటిని నిర్మూలించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, సౌజన్యలు అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా పుల్లారెడ్డి పేట, గడిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో విధ్యార్థిని, విధ్యార్థులకు బాల్య వివాహాల పట్ల అవగాహణ కల్పించారు. అలాగే బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా విరుద్ధం అని, చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే అనేక కష్టాలు వస్తాయన్నారు. అలాగే దువ్వూరు ఎస్ఐ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో సమాజంలో మహిళల పాత్ర, వాళ్ల హక్కులు బాధ్యతలు, మహిళా చట్టాలను గురించి దువ్వూరులోని కళ్యాణ మండపంలో వివిధ హైస్కూల్ విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధాన ఉపాధ్యాయులు వీణ, అణుపమ, రాణి, నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**దువ్వూరు, మార్చి 03, ప్రభాతవార్త:**
సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని మండల తహసీల్దార్ అక్బర్ బాష, ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ వర్గాల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం వాటిని సంబంధిత అధికారులకు పంపుతున్నామన్నారు. ఎక్కువగా రీ సర్వే జరిగిన గ్రామాల నుండి సమస్యలు వస్తున్నాయని వాటిని తగు రీతిలో పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ వేణుగోపాల్, వీఆర్వోలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గౌతమి మహిళా కళాశాలలో రక్తదాన శిబిరం




**ప్రొద్దుటూరు మార్చి 3 ప్రభాతవార్త**
మండల పరిదిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రినిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కడప నగరంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదాన శిబిరాలు ఉంటే రక్తం అవసరమైన వివిధ రక్త గ్రూపులకు చెందిన వ్యక్తుల కోసం తగిన ఆరోగ్యకరమైన దాతల నుండి సేకరించే శిబిరాలు అని, అలాగే చాలామంది వ్యక్తులు క్యాన్సర్ లేదా ఇతర ప్రాణాంతక వ్యాధులతో భాదపడుతుంటారని, ఈ రకమైన వ్యాధులకు చికిత్స సమయంలో రక్తం చాలా అవసరమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కో. డైరెక్టర్ శైలూష, డిప్లొమ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు కోటీశ్వర రావు, యాకూబ్ అలీ మహుమ్మద్ జాబీర్, విజయమ్మ, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి సామాజిక తనిఖీలు ప్రారంభం



ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో

**పీలేరు మార్చి 3 ప్రభాతవార్త :**
2023,24 సంవత్సరానికి పీలేరు మండల పరిధిలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై శాఖల ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ సిబ్బంది, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో శివ శంకర్ తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఓ అశోక్ రెడ్డి, ఎస్ఆర్పి ముర్షాద్, గతంలో ఇక్కడ పనిచేసిన ఏపీ మహేష్ పాల్గొన్నారు. మంగళవారం నుంచి గ్రామాల్లో ప్రారంభమయ్యే సామాజిక తనఖీ పనులను గ్రామ పంచాయతీల నందు సామాజిక తనిఖీ సిబ్బంది పనులు తనఖీ కూలీలతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని సామాజిక తనిఖీ సిబ్బంది, రైతులు కూలీలు, మేట్లు, ప్రజా ప్రతినిధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ పిఆర్ రాజు ఏఈ లు రమణయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది, సామాజిక తనికి సిబ్బంది పాల్గొన్నారు.

## పురుషుల మరియు మహిళ కేంద్రకారాగారం విజిట్

**కడప లీగల్, మార్చి 3, ప్రభాతవార్త:**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్. బాబాఫక్రుద్దీన్ నగరంలోని పురుషులు మరియు మహిళా కేంద్ర కారాగారాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, న్యాయ సహాయం రక్షణ సలహా వ్యవస్థ, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలిపారు. ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జైలు పరిసరాలను రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించడం జరిగింది. మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని మందులను సక్రమంగా వాడాలని తెలిపారు. భోజన సదుపాయాలు పరిశీలించారు. ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ తదితర అంశాలను వివరించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్, సెంట్రల్ ప్రిజన్, కడప, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ ప్రిజన్, ఖైదీలు పాల్గొన్నారు.

### ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు విజిట్

కేంద్ర మహిళా, పురుషుల కారాగారంలో ఉన్న ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను జిల్లా న్యాయ సేవాధికర సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ ఎస్.బాబాఫకృద్దీన్ సోమవారం విజిట్ చేశారు. లీగల్ ఎయిడ్ క్లినిక్‌లో ఉన్న పారా లీగల్ వాలంటరీలతో మాట్లాడుతూ ఖైదీల సమస్యలు ఏవైనా ఉంటే అర్జీల రూపంలో తీసుకొని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పంపడం జరిగుతుంది. కావునా ఖైదీల లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ విధి విధానాలను, పారా లీగల్ వాలంటరీ విధి విధానాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ పురుషుల కేంద్ర కారాగార, మహిళా కేంద్ర కారాగా సూపరింటెండెంట్ పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ గల సైనికులు అలా వ్యవహరించరు

**కడప మార్చి 3 ప్రభాతవార్త**
మాజీ సైనికులకు చెందిన స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా దానిని అమ్ముకొని తిరిగి దొంగే దొంగ దొంగ అన్నట్లుగా వ్యవహరిస్తున్న సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. వి రావు అక్రమాలను నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని మీరు బహిరంగ విచారణ సిద్ధమా అని జిల్లా మాజీ సైనికుల పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఫిలిప్ ఒక ప్రకటనలో సవాల్ విసిరారు. మీ దగ్గర ఉన్న రికార్డులు తీసుకొని మృత్యుంజయకుంటలోని సైనిక సంక్షేమ భవన్ కు వస్తే మీ కబ్జాలను నిరూపించడానికి మా అసోసియేషన్ సభ్యులు ,కార్యవర్గం సిద్ధంగా ఉన్నారని ఆయన సూచించారు. పెన్షనర్స్ పై తిరిగి ఆరోపణలు చేయడం పద్ధతి కాదని హితవు పలికారు. క్రమశిక్షణ గల సైనికులు ఈ విధంగా ఎవరు చేయరని ఆయన తెలియజేశారు.

## గ్రామాల్లో చిరుధాన్య విప్లవం

**చేయి చేయి కలిపితే చేతకానిది ఏముంటుంది? వీళ్లదీ అదేమాట. ఐదువేలమంది మహిళలు కాయగూరలు పండించి నగరాలకు ఎగుమతి చేశారు. ఫర్నిచర్ తయారుచేసి పట్టణాలకు పంపించారు. తాజాగా చిరుధాన్యాలని సామాన్యులకు చేరవచేస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు.**

జనగామ జిల్లాలోని కాకతీయ మహిళా సహకార సంఘం ఏం చేసినా అది తోటివారికి స్ఫూర్తినిస్తూనే ఉంది. కొవిడ్ తరవాత స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలోని పల్లెల్లో ఒక కార్పొరేట్ సంస్థ సర్వే నిర్వహించింది, ఆశ్యర్యంగా ఒక్క తాటికొండ గ్రామంలోనే 600 బిపి, షుగర్ వ్యాధిగ్రస్థులున్నట్టు ఆ సర్వేలో తేలింది. ఈ విషయం తెలుసుకున్న కాకతీయ మహిళా సహకార సంఘం సభ్యులు.. అనారోగ్యం నుంచి కోలుకోవడానికి చికిత్సతో పాటు చిరుధాన్యాలతో స్వీట్లతో సహా అన్ని రకాల వంటలూ చేసు కోవచ్చని ముందుగా తమ సంఘ సభ్యులకే అవగాహన కల్పించారు. ఆ తరవాత నుంచీ మహారాష్ట్ర, ఛత్తీసగఢ్, జార్ఖండ్ వంటిచోట్ల సేంద్రియ పద్ధతుల్లో పండించిన జొన్నలు, రాగులు, సజ్జలను నెలకోసారి లారీల్లో ఘన్‌పూర్ తెప్పించుకుంటున్నారు. సొంతంగా గిర్నీలు, మరమిల్లులు ఏర్పాటు చేసుకుని చిరుధాన్యాలని మర పట్టిస్తున్నారు. గ్రామాల్లో చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసి బయటకన్నా పది రూపాయలు తక్కువకే పిండి, రవ్వ అమ్ముతు న్నారు. ప్రస్తుతం వీరు 75 గ్రామాల్లో ప్రతి నెలా జొన్న, రాగి, సజ్జ పండి, రవ్వలతోపాటు గోధుమలను విక్రయిస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు. ఇంతకీ వీళ్ల ప్రయాణం ఎలా ప్రారంభమైందంటే 22 ఏళ్ల నక్రితం గ్రామీణ మహళల శక్తిని ప్రపంచానికి చాటేందు వెంకటస్వామి స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో 12 మంది సభ్యులతో కాకతీయ మహిళా మాక్స్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు.

# రెండో రోజు కొనసాగుతున్న సర్వే


సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

**పీలేరు మార్చి 03 ప్రభాతవార్త :**
భూ ఆక్రమణలపై కొనసాగుతున్న సర్వే పీలేరు మండలంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న భూ ఆక్రమణలపై సర్వే విచారణ రెండో రోజు కొనసాగింది .ఆరు బృందాలు గా ఏర్పడిన రెవెన్యూ అధికారులు పీలేరు గూడరేవు పల్లె ఎర్రగుంటపల్లి, ముదుపులవేముల దొడ్డిపల్లే ,బోడు మళ్లువారిపల్లె పంచాయతీల పరిధిలో భూ ఆక్రమణలపై సర్వే విచారణ చేపట్టారు .ఈ సర్వే వేగంగా సాగుతోంది. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వైకాపా ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న భూ ఆక్రమణలపై పోరాటాలు చేస్తూనే ఉన్నారు, ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అసెంబ్లీ సమావేశాల్లో పీలేరులో జరిగిన భూ అక్రమాలపై చర్చించారు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఇదే చర్చకు జవాబు చెప్పాలని భావించిన సీఎం ఓ కార్యాలయం నుంచి భూ అక్రమణాలపై విచారణ చేసి నివేదిక పంపాలని పీలేరు తహసిల్దార్ కార్యాలయానికి ఏ విషయాలు పంపింది కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగమేఘాలపైన సర్వే బృందం విచారణ చేపట్టింది. ఈ విచారణను పూర్తిచేసి నివేదికను జిల్లా స్థాయి అధికారులకు అందజేస్తామని పీలేరు తహసిల్దార్ భీమేశ్వరరావు తెలిపారు.

# పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్సై


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రామాంజనేయులు

**కలకడ మార్చి 3 ప్రభాతవార్త :**
పరీక్ష కేంద్రాన్ని ఎస్ఐ రామాంజనేయులు పరిశీలించినట్లు తెలిపారు. మండల కేంద్రమైన కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలలో సోమవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతుండడంతో ఎస్సై తన సిబ్బందితో పరిశీలించినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్ విధించినట్లు పరీక్షకు రానివారు ఎవరైనా అక్కడ జరిగిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని కృషి చేశారు. అలాగే పరీక్షలు చాలా సజావుగా జరుగుతున్నట్లు తెలియజేశారు.అనంతరం పరీక్ష కేంద్రం వద్దన్న మహిళా పోలీసులకు తగు సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలియజేశారు. అలాగే చీఫ్ సూపరిండెంట్ పుష్ప కుమారి మాట్లాడుతూ ఈరోజు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో భాగంగా మొత్తం విద్యార్థులు 332 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా ముగ్గురు గైర్హాజర్ కాగా 329 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్ డిపార్ట్మెంట్ అధికారి భాస్కర్ రెడ్డి, క్లర్క్ గోపాల్, పోలీసు సిబ్బంది కమల్, హోంగార్డు నాగిరెడ్డి, మహిళా పోలీసులు పాల్గొన్నట్లు తెలిపారు.

# వికలాంగులకు లైసెన్సులు మంజూరు చేయాలి వినతి

**పీలేరు, మార్చి 3 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలోనూ పీలేరు పట్టణంలో వివిధ రకాల కుల వృత్తులలో పని చేసుకుంటున్న వికలాంగులకు ద్విచక్ర మూడు చక్రాలు నాలుగు చక్రాల లైసెన్సులను మంజూరు చేయాలని పీలేరు ఇన్స్పెక్టర్ విజయలక్ష్మిని కోరినట్లు చలపతి తెలిపారు ప్రభుత్వం ఎన్నో రకాలుగా తమకు పథకాలను మంజూరు చేయడమే కాకుండా వికలాంగుల కోటాలలో ఉద్యోగాలు సైతం రిజర్వేషన్ కల్పించడంతో తమ కర్తవ్యాలను నిర్వర్తించేందుకు వివిధ రకాల వాహనాలలో గమ్యం చేరుకోవడానికి లైసెన్సులు తప్పనిసరి అని అందుకు ప్రభుత్వం స్పందించి అధికారులు మానవతా దృక్పథంతో తమకు లైసెన్సుల మంజూరు చేయాలని ఓ ప్రకటనలో కోరారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# గంగమ్మ తల్లికి ఘనంగా గ్రామ బోనాలు

**లక్కిరెడ్డిపల్లి : మార్చి 03 ప్రభాత వార్త**
మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లికి సోమవారం గ్రామ బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా ఆనవాయితీగా గంగమ్మ జాతర ముగిసిన మరుసటి రోజు అనంతపురం గ్రామపంచాయతీ ప్రజలతో పాటు ఇతర గ్రామాల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసులు భక్తులకు ఎలాంతో అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. పూజారులు చెల్లు గంగరాజు యాదవ్, చెల్లు దినేష్ కుమార్ యాదవులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.



# ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి



**తంబళ్లపల్లె మార్చి3 ప్రభాతవార్త :**
ఈనెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మల్లయ్య కొండ మహాశివునికి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. భవిష్యత్తులో జనసేన పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త నడుం బిగించాలని పిలుపునిచ్చారు. పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎద్దుల నరసింహులు, మల్లికార్జున, దామోదర్, నాగరాజు, నాగేంద్ర, అశోక్, సురేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# సింహ గర్జన సభను విజయవంతం చేయండి

**పీలేరు మార్చి 3 ప్రభాతవార్త :**
23వ తారీకు తిరుపతి లో జరుగు సింహ గర్జన సభను విజయవంతం చేయండి. మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి,, ఎస్.టి.డి హరి ఆధ్వర్యం లో, ఈరోజు కలికిరి మండలం మరికుంటపల్లి గ్రామంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది,, తిరుపతిలో జరుగు మాల సింహగర్జన సభను విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో రమేష్ బాబు, సహదేవ, గురు, రామ, బ్యాంకు రెడ్డప్ప, గంగాధర, గిరి, సురేష్, వెంకటస్వామి, శ్రీనివాసులు, విజయ్, శ్యాముల్, చంద్ర, కృష్ణ, రంగన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# జీతాలు పెంచాలని అధ్యాపకుల వినతి



**వేంపల్లి, మార్చి 03, ప్రభాతవార్త :**
2018 సంవత్సరంలో కాంట్రాక్టు నోటిఫికేషన్‌లో ఎగ్జామ్స్ రాసి మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ లో అపాయింట్మెంట్ అయినప్పటికీ, అధికారులు ఇచ్చిన గెస్ట్ ఫ్యాకల్టీ ప్రొసీడింగ్స్ ఆధారం చేసుకుని 7 సంవత్సరాలుగా యూనివర్సిటీ అధ్యాపకులు తో సమానంగా వర్క్ చేస్తున్న తమకు జీతాలు పెంచాలని అధ్యాపకులు వినతి పత్రం సమర్పించారు. ఒక్క రూపాయి శాలరీ పెంచకుండా మా తరువాత వచ్చిన వాళ్లకు కూడా రూ.15వేలు ఎక్కువ ఇస్తూ మా ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తూ అన్యాయం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం యూనివర్సిటీ టీచింగ్ అధ్యాపకులకు అందరికి జీవో నెం 110 ఇవ్వమని ఉత్తర్వులు ఇచ్చిన యూనివర్సిటీ అధికారులు మాత్రం మాకు మొండి చేయి చూపారని చెప్పారు. యూనివర్సిటీ అధ్యాపకులతో సమానంగా జీవో నెం.110 అమలు చేయాలని, డిసిగ్నేషన్ గెస్ట్ ఫ్యాకల్టీ నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మార్చాలని, 2018 నుంచి ఇప్పటి వరకు సర్వీస్ ఇవ్వాలని, కాంట్రాక్టు టీచింగ్ ఫ్యాకల్టీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నజీర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

# వన్యప్రాణులకు హాని కలిగించవద్దు



**సిద్దవటం, మార్చి 3, ప్రభాతవార్త:**
మండలంలోని లంకమల అటవీ ప్రాంతం సిద్దవటం ఫారెస్టు బీట్ కపర్తేశ్వర కోన అటవీ ప్రాంతంలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా నలంద హైస్కూలు విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ వన్యప్రాణులకు ఈ భూమి మీద స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తోడ్పడాలని వన్యప్రాణులకు ముప్పు వాటిల్లే కార్యక్రమాలు చేయకూడదని గ్రామంలో వన్యప్రాణి కనబడితే మాకు వెంటనే సమాచారం తెలపాలని హాని చేయకూడదని లంకమల అటవీ ప్రాంతమైన కొండ ప్రాంతాల్లో నిప్పు పెట్టడం వల్ల వన్నె ప్రాణులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని సంరక్షణకై ప్రతి ఒక్కరూ అటవీ ప్రాంతం పచ్చ తోరణంగా ఉండే విదంగా ఉండాలని విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూలు కరస్పాండెంట్ బాలు గారి వెంకట సుబ్బయ్య, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌సెల్‌లో పలు సమస్యలు పరిష్కారం



**కలికిరి, మార్చి 3, ప్రభాతవార్త:**
కలికిరి తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ మహేశ్వరీభాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి మండలంలోని 14 గ్రామ పంచాయతీల నుంచి రైతులు, ప్రజలు రెవెన్యూ సమస్యలపై తహసీల్దారు మహేశ్వరీభాయ్‌కి అర్జీలు సమర్పించారు. పలు సమస్యలను తహసీల్దార్ తన రెవెన్యూ సిబ్బంది సమక్షంలో పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సిబ్బంది ద్వారా గ్రామాల్లో పర్యటించి రైతుల సమక్షంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వోలు సురేష్‌కుమార్‌రెడ్డి, గౌరి, శిల్పకుమారి, ఆదిలక్ష్మి, పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ మనుగడకు ప్రశ్నార్థకం చేసుకోకూడదు


రైల్వే కోడూరు మార్చి 3 ప్రభాతవార్త

సమాజంలోని వారు మానవ మనుగడను ప్రశ్నార్థకం చేసుకోకూడదని రైల్వే కోడూరు రేంజర్ పి ఏ శ్యాంసుందర్ అన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ప్రైవేటు హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడను ప్రశ్నార్థకం చేసుకోకుండా జీవించాలని ఆయన అన్నారు. అడవిలో అక్రమంగా ప్రవేశించడం నేరమని అక్కడ ఉన్న జంతువులకు స్వేచ్ఛ భంగం కలిగించడం వలన ఇటీవల ఐదు రోజుల క్రితం మండలంలోని ఉర్లగడ్డ పోడు, కన్నెగుంట ఎస్టి కాలనీ వాసులు ఏనుగుల దాడిలో మృతి చెందిన విషయం విధితమేనన్నారు. ప్రతి ఒక్కరూ అటవీ సంపదను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అలా కాకుండా అడవిని నాశనం చేసుకుంటే పకృతి వైపరీత్యాలు జరుగుతాయి. అతి వృష్టి అనావృష్టి ఏర్పడుతుందని కోడూరు రేంజర్ శ్యాంసుందర్ తెలిపారు. వాటి వల్ల ప్రపంచ వన్యప్రాణులు దినోత్సవంగా ప్రజలు పై విషయాలను తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ గురవయ్య ఎఫ్‌బిఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ అన్నిటిలో కోతలు విధించారు

**కమలాపురం మార్చి03 ప్రభాతవార్త**
స్థానిక పార్టీ కార్యాలయంలో కమలాపురం ఇంచార్జ్ నరేన్ రామాంజనేయుల రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ నిరాశపరిచింది. గ్యారెంటీలు కాస్త బూరడీలుగా మారాయి. ఇచ్చిన హామీలన్నింటిలో కోతలు విధించారన్నారు. గత ప్రభుత్వం ఏపీని దివాలా తెలిసిందంటారు. మళ్లీ అప్పులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తామంటారా. వైసిపి రాష్ట్రాన్ని దివాలా తీస్తే అప్పులు ఎవరు ఇస్తారు. రాష్ట్రం దివాలా తీసి ఉంటే బడ్జెట్ తగ్గాలి కదా. ప్రజలపై ఎలాంటి భారం వేయమని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఇప్పుడు బడ్జెట్ లో చూస్తే అన్నిట్లో పనుల భారం ఖాయమని చెప్పారు. కొత్తగా పెన్షన్ల కోసం వేల దరఖాస్తులు వచ్చాయి. అంటే లక్షల్లో కోతలు విధించే వేళల్లో కొత్త పింఛన్లు ఇచ్చి పేదలకు అన్యాయం చేయబోతున్నారు. తల్లికి వందనానికి పొంగనామాలు పెడుతున్నారు. ద్వాక్రా మహిళలకు సున్నపడే రుణాలు ఇస్తామన్నారు. తీరా చూస్తే బడ్జెట్లో కేటాయింపులు లేవు. ఈ బడ్జెట్ ప్రజలకు మేలు జరుగుతుందా అని ప్రజల్లోకి వెళ్లి అడిగే దమ్ము ధైర్యం ఈ కూటమి ప్రభుత్వానికి ఉందా. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చాక అన్ని ప్రజల్లోకి చేరవేశారు. సంక్షేమాన్ని ఇంట్లో బందించాడు. అభివృద్ధిని గుమ్మంబైట వుంచాడు. ఆ విధంగా పరిపాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి గతంలో ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం మంచిదంటారా.. ఇలా గారిడి చేసే ప్రభుత్వం మంచిదంటారా ప్రజలే నిర్ణయించుకోవాలి. ఏది మంచి ప్రభుత్వం ఏది ముంచే ప్రభుత్వమో ప్రజలే తెలుసుకోవాలి. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నంతవరకు రాష్ట్ర ప్రజల సంక్షేమం అంధకారం అనేది క్లియర్. కూటమి ప్రభుత్వాన్ని చాలా రోజులు కొనసాగించ లేరన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై 12న మహాధర్నా

**మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :**
వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి విజయవాడలో ఈనెల 12న మహాధర్నా నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం రూరల్ మండలంలోని ఉపాధి పని ప్రదేశాలైన కొండామర్రిపల్లె, బోడిమల్‌దిన్నె, బెస్తపల్లి, పోతబోలు, ఎనుములవారిపల్లె, చిలకవారిపల్లె గ్రామాల్లో పర్యటించి మహాధర్నా గురించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. కార్మికుల డిమాండ్ల సాధన కోసంచేపట్టిన మహాధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు హరిశర్మ, రఘునాథ్, సుధాకర్, వెంకటరమణ, భూదేవి, భార్గవి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు పంచుతున్న దృశ్యం

# పీవీ సునీల్‌కుమార్ సస్పెన్షన్ న్యాయసూత్రాలకు విరుద్ధం

## బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు

**మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :**
సీనియర్ ఐపిఎస్ అధికారి సునీల్‌కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయడం సహజన్యాయ సూత్రాలకు విరుద్ధమని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు అన్నారు. అనుమతులు లేకుండా సునీల్‌కుమార్ విదేశాలకు వెళ్ళారన్న కారణంగా ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని ఆయన ఖండించారు. పీవీ సునీల్‌కుమార్ సొంత ఖర్చులతో వ్యక్తిగత హోదాలో అమెరికాలో ఉంటున్న కుమారిడిని చూడడానికి వెళ్ళారని ఎవరైనా విదేశాలకు వెళ్ళే హక్కు పూర్తి వ్యక్తిగనత స్వేచ్ఛ అని భారత అత్యున్నత న్యాయస్థానం ఐపిఎస్ అధికారి సతీష్ చంద్ర వర్మ కేసులో ఇదే విషయాన్ని పునరుద్ఘాటించింది అన్నారు. ప్రభుత్వం కనీసం నోటును జారీ చేయకుండా ఏకపక్షంగనా సస్పెండ్ చేయడం సరైదని కాదన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన నాయకులు వెంకటేష్, భానుప్రకాష్, లక్ష్మీనారాయణ, సయ్యద్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీచందు

# రేకుల షెడ్లు తొలగించకపోతే చర్యలు

**గాలివీడు, మార్చి 3(ప్రభాతవార్త):**
ఆర్అండ్‌బీ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన రేకులషెడ్లను తొలగించకపోతే చర్యలు తప్పవని ఆక్రమణదారులను ఏఈ ధర్మారెడ్డి హెచ్చరించారు. డీఈ వెంకటసుబ్బయ్య ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని గుర్రాలమిట్ట వద్ద సర్వే నంబర్ 467, 475/5బి, 475/6 ఆక్రమణలో ఉన్న రేకుల షెడ్లను వీఆర్ఓ అల్లాబకష్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్రమణదారులకు మూడు రోజులు గడువు ఇచ్చామని ఈలోపు రేకులషెడ్లు తొలగించకపోతే తామే స్వయంగా తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం

**గాలివీడు, మార్చి 3(ప్రభాతవార్త):**
చెట్టు కొమ్మ విరిగి పడిన ఘటనలో స్కూల్ విద్యార్థులకు తృటిలో పెనుప్రమాదం తప్పింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత కథనం మేరకు మండల పరిధిలోని వెలిగల్లులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉదయం 8.40 గంటల ప్రాంతంలో విద్యార్థులు ప్రార్థన చేయడానికి పాఠశాల మైదానంలో ఉన్న చెట్ల కింద నిల్చున్నారు. అయితే అక్కడే ఎత్తుగా ఉన్న సుంకేసుల చెట్టుకు ఉన్న పెలుసుబారిన బలమైన కొమ్మ ఒకటి ప్రమాదవశాత్తూ విరిగిపడటంతో ఒక్కసారిగా విద్యార్థులు ఉలిక్కి పడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు స్వల్పంగా రెమ్మలు తాకడంతో చర్మంపై గీచులు పడ్డాయని, వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించామన్నారు. అదృష్టవశాత్తూ విద్యార్థులకు పెద్ద పెనుప్రమాదం తప్పిందంటూ ఉపాధ్యాయులు ఊపిరిపీల్చుకున్నారు.



# మిట్స్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

**కురబలకోట, మార్చి 3 ప్రభాతవార్త**
మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) ప్రతిష్టాత్మకమైన సీతా రామ్ జిందాల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కింద 20 మంది ఏంసిఏ విద్యార్థులకు స్కాలర్‌షిప్ లు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ అన్నారు. మెరిట్‌ను దృష్టిలో ఉంచుకొని అర్హులైన విద్యార్థులను వారి విద్యా ప్రయాణంలో ఆదుకోవడానికి ఆర్థిక సహాయం ను అందించినట్లు ఆయన అన్నారు. విద్యార్థికి కనీసం రూ. 9,000 నుండి గరిష్టంగా రూ. 14,400 వరకు ఈ స్కాలర్‌షిప్ లు లభించాయన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించినందుకు సీతా రామ్ జిందాల్ ఫౌండేషన్‌కు కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ సంస్థ కు కృతజ్ఞతలు తెలియజేసారు మరియు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం లో స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మోలాలి తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి

**ఎడ్యుకేషన్, మార్చి 3 ప్రభాతవార్త**
జిల్లా ఓపెన్ ఇంటర్ పరీక్షలలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకొని ఓపెన్ స్కూల్ విద్య అధికారులను సస్పెండ్ చేయాలని పిడియస్‌యు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ డాక్టర్ షేక్ షంషుద్దీన్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ జిల్లాలో కడప నగరం మైదుకూరు ప్రొద్దుటూరు జమ్మలమడుగు బద్వేల్ ప్రాంతాలలో ఓపెన్ ఇంటర్ పరీక్షలలో విద్యార్థులకు పాస్ చేపిస్తామని చెప్పి విచ్చలవిడిగా ప్రైవేట్ స్టడీ సెంటర్ నిర్వాహకులు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, డిప్యూటీ డీఈవోలు,డిఇసి మెంబర్లు అండదండలతో డబ్బులు విద్యార్థుల దగ్గర నుండి వేలాది రూపాయలు వసూలు చేశారని ఎటువంటి రసీదు ఇవ్వకుండా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. అందుకే ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ ఇన్విజిలేటర్ల నియామకాలల్లో ఇష్టానుసారంగా ప్రైవేట్ స్టడీ సెంటర్లకు అనుకూలంగా నియమించారని మండిపడ్డారు. ఇలా జిల్లాలో ఓపెన్ ఇంటర్ పేరుతో లక్షలాది రూపాయలు చేతులు మారాయని విచారణ జరపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు బాలాజీ, విష్ణు, ఆనంద్, నందు తదితరులు పాల్గొన్నారు.




# శివోహం ఆధ్వర్యంలో అన్నప్రసాద సేవ

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త :**
స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా సోమవారం అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఏర్పాటు లక్ష్యం ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, అన్నప్రసాదం అందించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.


అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

# పొగడ్తలు తప్ప ప్రజలకు న్యాయం లేదు



ధర్నా చేస్తున్న నాయకులు

**పోరుమామిళ్ల రూరల్, మార్చి 3ప్రభాత వార్త:**
ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిఐటియు ఐద్వాసంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ పొగడ్తలు తప్ప ప్రజలకు ఏమాత్రం లాభసాటి కాదని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు, ఐద్వాసంఘం జిల్లా కార్యదర్శి గౌసి బేగం రైతు సంఘం జిల్లా నాయకులు పూసపాటి శ్రీనివాసులు సంయుక్తంగా మాట్లాడుతూ 2025, 2026 రాష్ట్ర బడ్జెట్లో గత ప్రభుత్వంపై నిందలు ప్రస్తుత సిఎంపై పొగడ్తలు మినహా ఏమీ లేదని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రులు ఆదాయం వనరులు ఎక్కడి నుంచి వస్తాయో స్పష్టంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు స్పష్టంగా ప్రజలకు ఈ బడ్జెట్‌లో కనపరచడం లేదని, మూడు లక్షల ఇరవై రెండు వేల 359 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ గొప్పగా ప్రవేశపెట్టారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పోలు నరసింహ, రవి, గురయ్య, ఓబులయ్య, దుర్గయ్య జేమ్స్, ఐద్వా సంఘం మండల నాయకురాలు బీబీ,మేరీ, ఓలమ్మ, వెంకటలక్ష్మమ్మ, వెంకటసుబ్బమ్మ, కొండమ్మ, దస్తగిరమ్మ, రహమ్మద్ బీ, ఓబులమ్మ ఫాతిమా వసంత వెంకలక్షుమ్మ మరియమ్మ, దీనమ్మ రైతు సంఘాల నాయకులు సిఐటియు కార్మికులు, ఐద్వా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు

**బద్వేల్ అర్బన్, మార్చి 3, ప్రభాతవార్త**
2024,25 విద్యా సంవత్సరానికి గాను "రైజింగ్ నాలెడ్జ్ ఎడ్యుటెక్ సొల్యూషన్స్ అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్" ఆధ్వర్యంలో పట్టణంలోని నెల్లూరు రోడ్డు, సరస్వతి పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో మంచి మార్కులు సాధించారు. ఈ మేరకు వీరిని రాయలసీమ జోనల్ స్థాయికి ఎంపిక చేసెట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. ఆదివారం కడప శ్రీ హరి డిగ్రీ కాలేజీలో నిర్వహించిన పరీక్షల యందు 1 వ తరగతి నుండి వి.నితిన్ తృతీయ స్థానము ,అదేవిధంగా 5 వ తరగతి నుండి జి తనీష్ కూడా తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల యజమాన్యాలు, గౌరవ సలహాదారుడు సుబ్రహ్మణ్యం యాదవ్, రామ్మోహన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను సిబ్బంది అభినందించారు.



# ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ

**మదనపల్లి క్రైమ్, మార్చి 3 ప్రభాతవార్త.**
సిటియం రోడ్డులోని ఐడిబిఐ బ్యాంక్ సిఎస్ఆర్ (కార్పొరేట్ సోసియల్ రెస్పాన్సిబిలిటీ )నిధులతో 5 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్‌లను సోమవారం అందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ టి. కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ బ్యాంక్ వ్యాపార దృక్పథంతోనే కాకుండా సేవా రంగంలో కూడా ముందుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు తమ సంస్థ ఆదేశాల ప్రకారం పట్టణంలోని బాపూజీ హై స్కూల్, బాలాజీ నగర్ యంపియూపీ ప్రభుత్వ పాఠశాల, కొత్తిండ్లు యంపియూపి స్కూల్, బసినికొండ జెడ్పీ స్కూల్, వలసపల్లి యంపియుపి పాఠశాలలకు 1.50 లక్షల రూపాయల తో కంప్యూటర్ లను అందించామన్నారు. యంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవరమైన మౌలిక వసతులను బ్యాంకు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ సౌకర్యాలు వినియోగించుకుని బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఏ. శివకృష్ణ, సిబ్బంది కృష్ణప్ప ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



**రాజంపేట అర్బన్, మార్చి3 ప్రభాతవార్త**
జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండలంలోని పెద్దకారంపల్లి, మందరం, పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాలలో గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు, బ్రూ సెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను అధికారులు ముమ్మరంగా వేసారు. రాజంపేట డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ వై విజయ భాస్కరరావు ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపసంచాలకులు విజయ భాస్కర్ రావు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతలను పాడి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ కె. ప్రతాప్ మాట్లాడుతూ బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను నాలుగు నుండి ఎనిమిది నెలల పెయ్య దూడలు ఆవులు లేదా గేదెలలో వేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో 186 గాలికుంటు వ్యాధి టీకాలను, 10 బ్రూసెల్లోసిస్ టీకాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్తిరాల పశువైద్యాధికారిణి కె. భాగ్యవతి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఎం వరదయ్య, ఎల్ ఎస్ ఏ పి. బసవరాజు, ఏ హెచ్ ఏ రాజేంద్ర, ప్రియాంక పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలు తనిఖీ

**కలికిరి, మార్చి 3, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని మద్యం దుకాణాలను వాల్మీకిపురం ఎక్సైజ్ సీఐ లత సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే మద్యాన్ని విక్రయించాలని దుకాణదారులకు సీఐ ఆదేశించారు. మండలంలోని గ్రామాల్లో ఎక్కడా బెల్టుషాపులు నిర్వహించరాదని నిర్వహించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. వాల్మీకిపురం ఎక్సైజ్ సీఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# వన్యప్రాణుల అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలి



**మైదుకూరు, మార్చి 03, ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి ప్రసంగిస్తూ భూమిపైన నివసిస్తున్న ప్రతి ప్రాణికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని సంరక్షించవలసిన బాధ్యత అందరి పైన ఉన్నదని తెలియజేశారు. జంతు శాస్త్ర అధ్యాపకులు సి. నరసింహారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 3న ఈ దినోత్సవం ఎందుకు జరుపుకుంటారంటే, ప్రపంచంలోని అనేక రకాల వన్యప్రాణుల మరియు వనస్పతుల గురించి అవగాహన కల్పించడం, వాటి సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయడం, వన్యప్రాణుల అక్రమ వ్యాపారాన్ని నిరోధించడం మరియు జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం ప్రధాన లక్ష్యంగా ఉంటుంది.ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం 2013 డిసెంబర్ 20న ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో నిర్ణయించబడింది. మొదటి ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని 2014లో జరుపుకున్నారు. ఈ తేదీని ఎంచుకోవడానికి కారణం, 1973లో అదే రోజున "వన్యప్రాణుల మరియు వనస్పతుల అంతరించిపోతున్న జాతుల అంతర్జాతీయ వాణిజ్యంపై సమావేశం" జరిగింది. 2025 సంవత్సరానికి ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం యొక్క ప్రత్యేకత "డిజిటల ఇన్నోవేషన్ ఫర్ వైల్డ్‌లైఫ్ కన్జర్వేషన్" అనే నినాదంతో జరుపుకుంటున్నారు.ఈ సంవత్సరం సందేశం డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వన్యప్రాణుల సంరక్షణను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అయ్యవారిరెడ్డి, రాధా రామ్, నవనీశ్వర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, సుబ్బరాయుడు, అనురాధ లక్ష్మి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు విద్యతో పాటు క్రీడలు అవసరం



**వాల్మీకిపురం, మార్చి 3 ప్రభాతవార్త:**

విద్యతో పాటు క్రీడల్లో యువత రాణిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని జిల్లా క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్కుమార్ అన్నారు. స్థానిక జీవీఎస్సీ ఎస్ క్రీడా మైదానంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజులు నిర్వహిస్తున్న అండర్12, అండర్15 బాల బాలికల క్రికెట్ లీగ్ ఫేస్1 పోటీలు ముగియడంతో సోమవారం క్రీడామైదానంలో ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన మదనపల్లె, చిత్తూరు డివిజన్లకు చెకందిన నాలుగు జట్లు పోటీ పడ్డాయన్నారు ఈ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫేస్ 2 క్రికెట్ లీగ్. మ్యాచ్లకు ఎంపిక చేయడంతో పాటు వీరికి మెరుగైన తర్పీదునిచ్చి, లీగ్2 లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్లో 40 మంది బాలురు, 20మంది బాలికలతో సహా 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోచ్ సునీల్ కుమార్, క్రీడామైదానం ఇన్చార్జి భరత్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పథకాలను
# గడపగడపకు తీసుకెళ్దాం



**ఒంటిమిట్ట మార్చి 3 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ నాయుడు పేర్కొన్నారు సోమవారం ఒంటిమిట్టలోని హరిత హోటల్లో మండల బిజెపి కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథ విచ్చేసిన వీరు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ విస్తృతస్థాయి మండల కార్యవర్గం శక్తి కేంద్ర ఇన్చార్జిలు నియమించుకొని కేంద్ర ప్రభుత్వం మరియు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి అందరినీ భాగస్వామ్యం చేయాలని పథకం వచ్చిన వారికి ఇది కూటమిప్రభుత్వం పథకం అని చెప్పి రానివారికి వచ్చేటట్టు చేయాలని వారి సందర్భంగా తెలియజేశారు అలాగే ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలో మీరందరూ భాగస్వామ్యం అయినందుకు గర్వించ దగ్గ విషయం ఆటో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే రాష్ట్రం 9 నెలల్లోనే కేంద్రం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగిందని ముఖ్యంగా పోలవరానికి నిధులు విశాఖ స్టీల్ ప్లాంట్ నిధులు అనేక జాతీయ రహదారులు కొత్త పరిశ్రమలు ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టడం జరిగిందని ఇలాగే రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందడానికి ఎక్కువ మంది యువతకు మహిళలకు ఉపాధి కల్పించడానికి అనేక రకాల కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగింది వాటన్నిటిని ప్రజలకు తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించి ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే విధంగా పనిచేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు ప్రధాన కార్యదర్శి పేరూరు కొండయ్య బిజెపి నాయకులు గురుజీ వర్మ సుబ్బారెడ్డి నరసింహులు పాల్గొన్నారు

## బాల్య వివాహలకు
# వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**బద్వేల్ అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త**

బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, ఐసీడీఎస్ సీడీపీవో శ్రీ దేవిలు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళ దినోత్సవంకు అనుబంధంగా మంగళవారం బద్వేల్ పురపాలక సంఘం నందు బాల్య వివాహాల నిర్మూలన పైన సంతకాల సేకరణ, అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు మహిళల ప్రాధాన్యత ను గుర్తించాలని, స్త్రీ లేకపోతే సృష్టి లేద,ని అలాంటి స్త్రీలను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగేలా తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. అలాగే మహిళలపై జరిగే దాడుల పట్ల చట్టాలను కఠిన తరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ సూపర్వైజర్ లు ,మహిళ కార్యదర్శులు, ఆశా వర్కర్స్ మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో రంజాన్ దీక్షలు..!

- పంచసూత్రాల దీక్షల్లో ముస్లింలు
- ఆధ్యాత్మిక శిక్షణా మాసంగా .. రంజాన్ మాసం..!
- దేవుని ఎదుట సాక్ష్యాన్నిచ్చే మాసం..



**(అన్నమయ్య ప్రతినిధి – ప్రభాతవార్త)**

రంజాన్ మాసం శుభాల సమాహారం. మానవుడు తన శక్తిమేర పుణ్యాన్ని తోడుకునే అవకాశం రంజాన్ మాసం ఇస్తుంది. ఈ మాసంలోనే మానవుని ఇహపర సాఫల్యానికి మార్గం చూపే దివ్య ఖురాన్ అవతరించింది. ముస్లింలు పంచ సూత్రాలను విధిగా పాటిస్తూ దీక్షతో నడిచే ఆధ్యాత్మిక శిక్షణా మాసంగా రంజాన్ మాసం వెలుగొందుతున్నది. రంజాన్ మాసం ఆదివారం నుండి మొదలైంది. అన్నమయ్య జిల్లా వ్యాపితంగా భక్తి శ్రద్ధలతో ముస్లింలు రంజాన్ మాస దీక్షలు పాటిస్తున్నారు. పంచ సూత్రాల్లో మొదటిది కల్మా, రెండవది నమాజ్, మూడవది రోజా, నాలుగవది జకాత్, ఐదవది హజ్. పేద ధనిక భేదం లేకుండా ప్రతి ముస్లిం కల్మా, నమాజు, రోజాను రంజాన్ మాసంతో సంబంధం లేకుండా ఎప్పుడూ విధిగా పాటించాలి. రంజాన్, బక్రీద్ మాసాల్లో ఈ మూడింటితో పాటు జకాత్, హజ్ సూత్రాలను విధిగా పాటించాల్సి ఉంటుంది. రంజాన్ మాసం దీక్షల్లో ప్రతి ముస్లిం రంజాన్ మాసంలోనే కాకుండా మిగిలిన మాసాల్లో కూడా ఏలా ఉండాలి, ఎలాంటి కార్యాల్లో పాల్గొనాలి తదితర నియమ నింబంధనలతో కూడిన ప్రణాళికతో ముస్లింను సన్మార్గంలోకి తీసుకెళుతుంది. రంజాన్ మాసం పవిత్రత, పంచ సూత్రాలను ఇస్లాం వివరించింది. కల్మా సూత్రంలో ప్రతి ముస్లిం దేవుడు ఒక్కడేనని ఈ సృష్టికి మూలకారకుడని ఆయనకు సరిసమానంగా మరొకటి లేదని విశ్వసించాలి. నమాజ్ సూత్రంలో ధనిక, పేద భేదం లేకుండా రోజుకు అయిదు మార్లు నమాజ్ చేయాలి. రోజా సూత్రంలో ప్రతి ముస్లిం రంజాన్ మాసమంతా ఉపవాసాలు విధిగా పాటించాలి, జకాత్ సూత్రంలో ధనిక వర్గానికి చెందిన వారు తమ సాలీనా ఆదాయంలో రెండున్నరశాతం ఆదాయాన్ని పేదలకు విధిగా పంచిపెట్టాలి. హజ్ సూత్రంలో సౌదీ ఆరేబియా లోని మక్కా పట్టణంలోని కాబతుల్లా (దైవగృహం)ను ఆర్థిక స్థోమత కలిగిన ప్రతి ముస్లిం తన జీవితంలో ఒకసారి అయినా తప్పనిసరిగా సందర్శించాలి. రంజాన్ దీక్షలను పాటించే వారికి దేవుని ఎదుట సాక్ష్యమిచ్చే మాసంగా రంజాన్‌కు ఇస్లాంలో గుర్తించబడింది. ముస్లింలు సత్కార్యాలు చేసి దైవ ప్రసన్నత పొందేందుకు వీలుగా దేవుడు కొన్ని సువర్ణావకాశాలను ప్రసాదించారు. ఈ సువర్ణావకాశాలలో రంజాన్ మాసం ఒకటి. ఉపవాస వ్రతాన్ని పాటించి సత్కార్యాలు చేసి ఖురాన్ పారాయణం, దానధర్మాలు, నమాజ్ చేసిన వారి పట్ల రంజాన్ మాసం దేవుని ఎదుట సాక్షమిస్తుంది. తప్పులను క్షమించమని సిపార్సు చేస్తుంది. సంవత్సరానికి ఒకసారి వచ్చే రంజాన్ మాసాన్ని ఎప్పటికప్పుడు భక్తిప్రవత్తులతో పంచ సూత్రాలు పాటించి సాగనంపే బాధ్యత ప్రతి ముస్లింపై ఇస్లాంలో వివరించబడింది. రంజాన్ మాసంలో ముస్లింలు తమ ఆచరణలను ఒకసారి పరిక్షించుకోవాలని. వెలకట్టలేని మాసాన్ని పొంది దాన్ని సరిగ్గా వినియోగించుకున్నామా? లేమా?అని ఆత్మ విమర్శ కూడా చేసుకోవాలని. ఒకవేళ రంజాన్ మాసం తరువాత కూడా మార్పు రాకుంటే మేలుకోవాలని కూడా తెలియజేస్తుంది. ఎందుకంటే మరణానికి సమయం లేదు. అది ఎప్పుడైనా రావచ్చు. కాబట్టి ప్రతి ముస్లిం తననుతాను పరీక్షించుకునేందుకు పవిత్ర రంజాన్ మాసం ఎంతగానో తోడ్పడుతుంది. జీవితంలో ఎప్పుడూ నమాజ్ చేయనివారు ఉపవాస వ్రతాన్ని పాటించని వారు దాన ధర్మాలు, ఇతర సత్కార్యాలు చేయనివారు కనీసం పవిత్ర రంజాన్ మాసంలోనైనా మేలుకొని చిత్తశుద్ధితో పశ్చాతాపం చెంది పంచసూత్రాలను విధిగా పాటించాల్సి ఉంటుంది. పవిత్ర రంజాన్ మాసం పశ్చాతాపపడే ఓ సువర్ణావకాశాన్ని కూడా అందిస్తు ఒదన్నది ముస్లింల నమ్మకం. రంజాన్ మాసంలో చేసే నమాజ్, దానధర్మాలకు ఇతర మాసాల్లో చేసే నమాజ్, దానధర్మాల కంటే అధిక పుణ్యం లభిస్తుందన్నది కూడా ముస్లింల నమ్మకం.

### - ఫితర్ దానం.. పేదల హక్కు ప్రాముఖ్యత

ఫితర్ దానం ఇవ్వడం ప్రతి ముస్లింకు (వాజిబ్) విధిగా నిర్ణయించబడింది. ఫితర్ అంటే పేదల హక్కు. ఇస్లాం మానవుల సహజ భావోద్రేకాలను సమాజంలోని పేద ప్రజల సంక్షేమానికి ఎలా వినియోగించాలో తెలియజేస్తుంది. రంజాన్ ఉపవాస వ్రతాలు పూర్తవ్వడం విశ్వానికి ఒక సంతోషకరమైన విషయమైతే ఆ సంతోషం వ్యక్తమయ్యేందుకు ఇస్లాం అతని చేత పేదలకు ఫితర్ రూపేణా కొంత ఆర్థిక సహాయాన్ని అందజేయిస్తుంది. ఫితర్ దానం ఇవ్వగల ఆర్థిక స్థోమత ఉన్న ప్రతి వ్యక్తి పేదలకు ఫితర్ తప్పనిసరిగా ఇవ్వాలి. ఫితర్ దానం కూడా ఇస్లాంలో మనిషికి ఇంత అని నిర్ణయించడం జరిగింది. ఇది పేదవారంతా రంజాన్ పండుగ చేసుకునేందుకు ఉపయోగపడుతుంది. ఈ మొత్తాన్ని పండుగకు ముందే ఇవ్వాల్సి ఉంటుంది. ఫితర్ అంటే ఉపవాసాన్ని విరమించడం అని అర్థం. ఈదుల్ ఫితర్ అంటే రంజాన్ ఉపవాసాలు ముగించి సంతోషించే రోజు, అదే పండుగ రోజు. ఈ ఫితర్ చెల్లింపు వెనుక విశ్వానికి మరో ప్రయోజనం కూడా ఉంది. మనిషి ఎంత నిష్టగా ఉపవాసం పాటించినా అతని వల్ల కొన్ని పొరపాట్లు జరుగుతాయి. ఒకసారి అతనికి తెలియకుండా పొరపాట్లు జరగడం కూడా సంభవమే. అందువల్ల ఈ పొరపాట్లు హరించబడేందుకు ఇస్లాం ముస్లింలకు ఫిత్రా చెల్లింపు విధిగా నిర్ణయించింది. ఫిత్రా చెల్లించాల్సిన వారు ఎవ్వరంటే ఆర్థిక స్థోమత కలిగిన ముస్లింలు. తనతో పాటు యుక్త వయసుకు రాని తన సంతానం తరపున కూడా ఫిత్రా చెల్లించాలి. యుక్త వయస్సు కలిగిన సంతానం ఆర్థిక స్థోమత కలిగిన వారైతే స్వయంగా వారే ఫిత్రా దానం చేయాల్సి ఉంటుంది. తెలివి స్పృహకు దూరమైన సంతానం తరపున కూడా తండ్రి ఫితర్ చెల్లించాల్సి ఉంటుంది. యజమాని తన సంరక్షణలో ఉండే సేవకుల తరపున ఫితర్ చెల్లి ంచాలి. రంజాన్ దీక్షలు పాటించని వారు కూడా ఫితర్ దానం చేయాలని ఇస్లాం చెబుతుంది.



## అంగ రంగ వైభవంగా ఊంజల్ సేవ

**కలకడ మార్చి 3 ప్రభాతవార్త :**



ఊంజల్ సేవను నిర్వహిస్తున్న దృశ్యం

ఊంజల్ సేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆలయ ధర్మకర్త రవీందర్ శర్మ పేర్కొన్నారు. మండలంలోని దేవలంపేటలో వెలిసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో గత నెల 20వ తేదీ నుండి ఈనెల మూడవ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. చివరి రోజు ఊంజల సేవను నిర్వహించి ధ్వజ అవరోహణం గావించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు విజయసారథి శర్మ, కమిటీ సభ్యులు మద్దిపట్ల వెంకటరమణ నాయుడు, శ్రీనివాసులునాయుడు, మల్లికార్జుననాయుడు జనార్ధన్ నాయుడు, శేఖర్‌నాయుడు, కుమార్‌నాయుడు, చంద్రబాబునాయుడు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై ఊరేగిన బోలా శంకరుడు

**కె.వి పల్లి మార్చి 3 ప్రభాతవార్త:**



కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి

బోలా శంకరుడు ఆశ్వ వాహనంపై ఊరేగినట్లు ఆలయ ధర్మకర్త రవీందర్ శర్మ తెలిపారు. మండలంలోని దేవళం పేటలో వెలిసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో గత కొద్దిరోజులు జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏకిలా నాయుడులు తమకు కేటాయించిన వాహనం అశ్వ వాహనమును రంగురంగుల విద్యుత్ దీపాలు పూలమాలలతో అలంకరించి దేవళంపేట, కలగడ, ఎర్రయ్య గారి పల్లి తదితర గ్రామాలలో ఊరేగించడం జరిగిందని తెలిపారు. ఈ ఊరేగింపు నందు బళ్లారి డబ్బులు, కోలాటాలు, గిరికి డాన్స్, పిల్లనగ్రోవిలు, తదితర వాయిద్యాల మధ్య ఊరేగింపును ఘనంగా నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలయ్య గారి పల్లి సర్పంచ్ విశ్వనాథ నాయుడు, ఆలయ అర్చకులు విజయసారథి శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనటం తెలిపారు.

## గంగమ్మ జాతర హుండీ ఆదాయం...

**లక్కిరెడ్డిపల్లి : మార్చి 03 ప్రభాత వార్త**



హుండీలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర జరిగిన మూడు రోజుల కు గాను హుండీ లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా సోమవారం హుండీ లెక్కింపు ఇన్స్పెక్టర్ శివయ్య అధ్వర్యంలో జరిగింది. హుండీ లెక్కించిన అనంతరం ఆదాయం మొత్తం 15 లక్షల 43 వేల 302 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసులు తెలిపారు. 300 రూపాయలు , 100 రూపాయలు , 10 రూపాయల టికెట్ల ద్వారా 6,55,775 రూపాయలు , శాశ్వత హుండీ ద్వారా 4,67, 260 రూపాయలు, తాత్కాలిక బట్టల హుండీ ద్వారా 4,19,752 రూపాయలు మొత్తం 15, 43, 302 రూపాయల ఆదాయం , అలాగే హుండీలో బంగారం 11,100 గ్రాములు, వెండి 1,92,880 గ్రాములు వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు చెల్లు గంగరాజు యాదవ్, చెల్లు దినేష్‌యాదవ్, సేవా బృందం పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు



**కడప కార్పొరేషన్ మార్చి 3 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప జియోన్ కళాశాల క్రీడా ప్రాంగణంలో మహిళా ఉద్యోగుల ఆటల పోటీలను కడప జిల్లా యన్జివో అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి. రవికుమార్, జియన్ ప్రిన్సిపాల్ రోడా మెర్సీ, యమ్ పి డి, తరుణ్ ప్రారంభించారు. మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు నిర్మల జోతి,, కన్వినర్ భారతి ల ఆధ్వర్యంలో సోమవారం కడపలో మహిళలకు షాట్ పుట్, జావిల్లిన్ త్రో, డిస్కస్ త్రో, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళా విభాగం నాయకులు కృష్ణ కుమారి, జానకి, పద్మజ, లక్ష్మి, ప్రమీల జోతి, ఏ కె పద్మ, అరుణమ్మ, గాయిత్రి, చందన, సంగీత, స్వర్ణలత, రోజా, నాయకులు నిత్యపూజయ్య, శ్రీనివాసులు, సైలేశ్వర్ రెడ్డి, నాగార్జున, పద్మనాభం, రాయచోటి యన్జివో సెక్రటరీ డి. వెంకటేశ్వర్ రెడ్డి, రాయచోటి బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఆర్.జయచంద్ర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**వేంపల్లి, మార్చి 03, ప్రభాతవార్త :**



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, వేంపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎ.సురేష్ రెడ్డి అన్నారు. వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్లో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు, వ్యాయామం , శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని వివరించారు. తల్లిదండ్రులు గర్వించేలా మంచి ప్రవర్తన, విజయం సాధించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య హైస్కూల్ చైర్మన్ బి. చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పరస్పర గౌరవం, చదువుపై దృష్టి పెడితే, వారు భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవచ్చు అని చెప్పారు. అలాగే, పోలీస్ శాఖ విద్యార్థులకు ఇచ్చిన మార్గదర్శకాన్ని పాటించి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని సూచించారు. పోలీస్ అధికారులు విద్యార్థులతో ఒక ఆటను నిర్వహించారు. విజేతలకు ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది.కార్యక్రమంలో సబ్‌ఇన్స్పెక్టర్ తిరుపాల్ నాయక్, సిబ్బంది ప్రసంగించారు.

## అన్న ప్రసాద వితరణ మహా పుణ్య కార్యం

**చాపాడు. మార్చి 3. ప్రభాతవార్త.**



అన్న ప్రసాద వితరణ మహా పుణ్య కార్యమని అటువంటి మహత్తర కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అల్లాదుపల్లె దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ తెలిపారు. అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ప్రతి సోమవారం విశేష పూజలతో పాటు, అన్నప్రసాద వితరణ పెద్ద ఎత్తున నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం విశ్వనాథపురం గ్రామానికి చెందిన టిడిపి యువ నేత ఇరగమ్ రెడ్డి కార్తీక్ రెడ్డి కుటుంబ సభ్యులుభక్తులకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, అన్నప్రసాద వితరణ కార్య క్రమం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు.

## క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలి

**పులివెందుల రూరల్ మార్చి 03, ప్రభాతవార్త :**

బాలికలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని అధ్యాపకురాలు అరుణ అన్నారు. పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా కౌమారదశ బాలికలకు రక్తహీనత నివారణ అవగాహనా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు అరుణ మాట్లాడుతూ రక్తహీనత నివారణ గురించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ముఖ్యంగా బాలికలలో ఐరన్, హెమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండడం వలన కళ్ళు తిరిగిపడిపోవటం, అలసట రావటం తదితర అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. ఆకు కూరలు, పండ్లు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్ లో ఐరన్ పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కనుక బాలికలు వాటిని రోజు వారి ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవటం ద్వారా రక్తహీనత నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మారతమ్మ, కళాశాల విద్యార్థులు భాస్కర్, గిరీష్ పాల్గొన్నారు.





# మదనపల్లెను జిల్లాగా ప్రకటించండి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :**



ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

సార్వత్రిక ఎన్నికల హామీల్లో భాగంగా మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆయన కోరారు. అదే విధంగా 25ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న ఆటోనగర్‌ను పూర్తి చేయాలని కోరారు. మదనపల్లె ఇటు బెంగుళూరుకు అటు చెన్నైకు దగ్గరలో ఉన్నదని, రెండులక్షల జనాభా ఉన్న పట్టణంలో నిరుద్యోగ సమస్యను నెరవేర్చేందుకు వంద ఎకరాల్లో ఐటి హబ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. మదనపల్లె-నిమ్మనపల్లె, మదనపల్లె-రామసముద్రం రోడ్లు డబుల్‌రోడ్లుగా చేయాలని విన్నవించారు. అదే విధంగా ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక రెవెన్యూ శాఖను కేటాయించాలన్నారు. అసెంబ్లీలో మదనపల్లె నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి, ఐటిశాఖ మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకురావడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేను అభినందిస్తున్నారు.

## ఆలయ గోశాలలో గోవుకు శ్రీమంతం

### అధికసంఖ్యలో మహిళలు హాజరై పూజలు

**మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :**



గోపూజ చేస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని అనపగుట్ట, శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీఅభయ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు ఉన్న గోశాలలో సోమవారం గోవుకు శ్రీమంతం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి గోవుకు వైభవంగా శ్రీమంతం జరిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి, ఛైర్మెన్ దయ్యాల మల్‌రెడ్డిలు మాట్లాడుతూ గోశాల యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. గోశాలలో ఏదైనా శ్లోకం, పురాణం చదివితే మరింత పుణ్యం లభిస్తుందని వారు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభయ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద గోశాలలో గోవుకు శ్రీమంతం జరపడం పట్ల అభినందిస్తున్నారు.

## విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు : తహసీల్దార్



**గాలివీడు, మార్చి 3(ప్రభాతవార్త):**

అధికారుల విధులకు విఘాతం కలిగించేలా పదేపదే తప్పుడు అర్జీలను సమర్పించి బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో భాగంగా ప్రజల నుండి పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గోరాన్‌చెరువు గ్రామం కుమ్మరపల్లెకు చెందిన అనిమేల నాగరాజు, అనిమేల పార్వతమ్మలు తమ భూసమస్యను పరిష్కరించాలంటూ గతంలో ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసుకోగా రెవెన్యూ అధికారులు, సర్వేయర్ వెళ్లి సమస్యను పరిష్కరించారన్నారు. అయితే ఫిర్యాదుదారుడు మాత్రం పరిష్కరించబడిన అంశంపై ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించేలా పదేపదే ఆన్‌లైన్ ద్వారా రెవెన్యూ సిబ్బంది తనపై దాడి చేశారని లంచం తీసుకున్నారని పాస్‌బుక్‌లు ఇవ్వలేదని తనపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ సిబ్బందిపై బెదిరింపు ధోరణినితో కక్షపూరితంగా ఆన్‌లైన్‌లో ఏకంగా 213 ఫిర్యాదులు నమోదు చేశాడన్నారు. ఇప్పటికే పలుమార్లు గ్రామాన్ని సందర్శించి వారి భూసమస్యను పరిష్కరించినప్పటికీ సదరు ఫిర్యాదుదారుడు మాత్రం అధికారుల విదులకు ఆటకం కలిగించేలా తప్పుడు సమాచారంతో ఫిర్యాదులను పునరావృతం చేస్తున్నారన్నారు. తప్పుడు సమాచారంతో ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలాజీ, వీఆర్ఓలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగులోకి బ్రిటిష్ కాలం నాటి తూర్పు బావి....!

**మైదుకూరు, మార్చి 03, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని పాత మామిళ్ల పల్లెకు తూర్పు వైపున బ్రిటిష్ కాలం నాటి బావిని వెలుగులోకి తెచ్చినట్లు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైదుకూరు మున్సిపాలిటీలోని 1905 బ్రిటిష్ సర్వే మ్యాప్ ఆధారంగా ఈ బావి1268 సర్వేనెంబర్లో ఉన్నట్లు తెలిపారు. ఆనాటి కాలంలోని పిచ్చపాడు గ్రామం (చాపాడు మండలం) లో 400 కుటుంబాలు ఉండేవని వాటిలో ఎక్కువగా కాల్వ, కోనేటి, కాట్రగడ్డ,, మామిళ్ళపల్లె, పిచ్చపాటి అను ఇంటి పేరు కల బ్రాహ్మణులు నివసించే వారన్నారు. దీంతో పిచ్చపాడు గ్రామాన్ని బ్రాహ్మణ అగ్రహారంగా పిలిచేవారు. ఈ బ్రాహ్మణులు పాత మామిళ్ళపల్లెలో కూడా నివసించేవారని చెబుతున్నారు. పాతమామిళ్ళ పల్లెకు చెందిన కాల్వ బ్రాహ్మణులు కర్ణాలుగా పని చేసే సమయంలో ఈ బావిని నిర్మించారని బావి గుండ్రంగా, చిన్నదిగా ఉందని బావి ఎటు చూసినా 12 అడుగుల కటకం ఉంటుందని బావికి కుడి వైపు మెట్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ బావిలోని నీటిని కపిలాల ద్వారా ఆకాలంలో నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిని సాగు చేసే వారన్నారు. తాగునీటి అవసరాలకు ఈ బావి నీటిని ఉపయోగించేవారని వివరించారు. బ్రిటీష్ కాలం నాటి ఈ బావి గురించిన సమాచారం తనకు తెలిసేందుకు పాత మామిళ్లపల్లెకు చెందిన కృషివలుడు, కర్షకరత్న, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత పంది టి క్రిష్ణమూర్తి, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గోశెట్టి రామ్మోహన్, శ్రీ నగరం రాఘవ సహకరించారని చెప్పారు.